




సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
గురువారం 2 అక్టోబర్ 2025 పేజీలు 8

సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా..

# కూటమి శ్రమిస్తోంది

- సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం..
- మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి



(కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్)

సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శ్రమిస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి రహదారులు భవనాల అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని, ముఖ్యంగా పింఛన్లు, స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ నిర్వహణ సహా హామీలన్నీ పక్కాగా అమలు చేసి సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. మెగా డీఎస్సీతో దాదాపు 16 వేల ఉపాధ్యాయ నియామకాలను పారదర్శకంగా నిర్వహించి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ద్వారా రోడ్లకు మరమ్మతులు చేపట్టామని, దీనితోపాటు అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఒకటో తేదీనే జీతాలు, మిగతా 2లో...

# వీఐపి దర్శనాలు లేవు



- కృష్ణానది ఉధృతి వల్ల అమ్మవారి తెప్పోత్సవం, జలవిహారం రద్దు
- గురువారం ఉదయం జరిగే పూర్ణాహుతితో దసరా ఉత్సవాలు పరిసమాప్తం
- దుర్గగుడి ఈవో శీనా నాయక్

వివరాలు 2లో...



## ఇంద్రకీలాద్రిపై త్వరలో నూతన క్యూ కాంప్లెక్స్

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

వివరాలు 2 లో




# 2న సీఎం పర్యటన

- గాంధీహిల్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న సీఎం
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ, కలెక్టర్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్** : ఈ నెల 2న గాంధీ జయంతి సంధర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని గాంధీ హిల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా గాంధీ హిల్‌లో లిఫ్ట్, ట్రైన్ మొదలైన పలు అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో బుధవారం ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ లక్ష్మి శా ఇతర శాఖల అధికారులతో కలిసి టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని గాంధీ హిల్, పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేస్తున్న బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. అనంతరం భద్రతా పరంగా ఎటువంటి చిన్న 2 లో



(మొదటిపేజీ తరువాయి)

## సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా కూటమి శ్రమిస్తోంది

పింఛన్లు ఇస్తూ ఆర్థిక భద్రత కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమన్వయంతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. జిల్లా, పార్లమెంటు, నియోజకవర్గం, మండలం యూనిట్‌గా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రూ.2 కోట్ల వ్యయంతో విజయవాడ రహదారి అభివృద్ధికి చర్యలు చేపట్టామని, మూడు స్తంభాల సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు 80 అడుగులకు విస్తరించేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద రూ.13 కోట్లతో గతంలో ఆగిపోయిన పనులను ప్రారంభించామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కాబోతున్నాయన్నారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, కర్నూలు ఇండస్ట్రియల్ పార్క్ పూర్తి చేస్తామని, 2047 నాటికి దేశంలోనే అగ్రస్థాయి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడం కోసం కూటమి ప్రభుత్వం కష్టబడి పని చేస్తుందని, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీ సీ బి సి ఛైర్మన్ బండి రామకృష్ణ, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ రొండి కృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని,నగర అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు

## 2న సీఎం పర్యటన



లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్ట మైన బందోబస్త్ ఏర్పాట్లు, ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. రేపు టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని గాంధీ హిల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. ఈ నేపధ్యంలో ఈ కార్యక్రమంలో మంత్రులు, వి.ఐ.పి.లు, ఇతర అధికారులు పాల్గొంటారు. గాంధీ హిల్ పరిసర ప్రాంతాలలో, వి.వి.ఐ.పి. ప్రయాణించు మార్గాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎ.సి.పి. దుర్గారావు, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై త్వరలో నూతన క్యూ కాంప్లెక్స్

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి నూతన క్యూ కాంప్లెక్స్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. దసరా శరన్నవరాత్రులలో పదవ రోజైన బుధవారం శ్రీ మహిషాసుర మర్దిని గా దర్శనమిస్తున్న అమ్మవారిని పట్టాభి రామ్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... దుర్గగుడి అభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం నూతన క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి ముఖ్యమంత్రి అంగీకరించారని చెప్పారు. చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, దేవస్థానం, పోలీస్ శాఖ సమిష్టి గా పటిష్ట ఏర్పాట్లు చేయడం తో దసరా ఉత్సవాలకు హాజరవుతున్న లక్షలాది మంది భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా అమ్మవారి దర్శనం చేసుకుంటున్నారన్నారు. నగరం అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగుతోందని చెప్పారు. విజయవాడ ఉత్సవ్‌తో ఈ దసరా చిరస్మరణీయంగా నిలిచిపోతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# దసరా రోజున వివిపి దర్శనాలు లేవు



**కృష్ణానది ఉధృతి వల్ల అమ్మవారి తెప్పోత్సవం, జలవిహారం రద్దు**

**గురువారం ఉదయం జరిగే పూర్ణాహుతితో దసరా ఉత్సవాలు పరిసమాప్తం**

**దుర్గగుడి ఈవో శీనా నాయక్**

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** అమ్మవారి దర్శనానికి భవాని దీక్ష ధారులు అధికంగా తరలివస్తున్నందున గురువారం విఐపి, ప్రోటోకాల్ దర్శనాలను రద్దు చేశామని దుర్గగుడి ఈవో శీనా నాయక్ తెలిపారు. మూలా నక్షత్రం రోజున నిర్వహించిన రీతిలోనే దసరా రోజున కూడాఅన్ని క్యూ లైన్ లలో ఉచిత దర్శనాలు కొనసాగుతాయని చెప్పారు. కృష్ణానది కి వరద ఉధృతి అధికంగా ఉన్నందున నదిలో అమ్మవారి తెప్పోత్సవం, జలవిహారం ఉండవన్నారు. అయితే శివాలయం నుంచి దుర్గా ఘాట్ వరకు ఊరేగింపుగా వెళ్లి శాస్త్రోక్తంగా జరపాల్సిన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. భక్తుల రద్దీ రీత్యా తెల్లవారుఝాము న రెండు గంటల నుంచి దర్శనానికి అనుమతిస్తామని చెప్పారు. దసరా రోజున క్యూలైన్లోని భక్తులందరికీ లడ్డు ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తామన్నారు.

**బుధవారం సాయంత్రానికి 62 లక్షల రూపాయల ఆదాయం**

దసరా ఉత్సవాలలో పదవ రోజు బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి పలు రకాల సేవల రూపేణా రూ. 62లక్షల 16వేల 970 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. 15 రూపాయల లడ్డులు 12,847 విక్రయించగా 1,92,705 రూపాయలు , వందరూపాయల లడ్డు బాక్స్ లు 54,705 విక్రయించగా రూ.54,70,500 ఆదాయం వచ్చిందని తెలిపారు. ఇవి కాకుండా పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా ముప్పైఆరు వేలు, ప్రత్యేక పరోక్ష చండిహోమం ద్వారా 24 వేలు, అదేవిధంగా ప్రత్యేక ఖడ్గమాలార్చన ద్వారా 20,464 రూపాయలు ఫోటో క్యాలెండర్ల విక్రయం ద్వారా 6,170 రూపాయలు, కేశఖండన ద్వారా రూ.4,58,720 ఇతరత్రా 8,411 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి 85,094 మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నట్లు చెప్పారు. చిన్నారులు తప్పిపోకుండా 5,042 ట్యాగ్ లు చిన్నపిల్లలకు వేశామన్నారు. 25,533 మందికి అన్న ప్రసాద వితరణ చేశామని, 17,29,057 లడ్డూలను లను విక్రయించినట్లు తెలిపారు.

# నెలలో మొదటి రోజునే ఠంచనుగా పింఛన్ల పంపిణీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పింఛనుదారులకు ప్రతి నెల మొదటి రోజునే ఠంచనుగా పింఛన్లను అందించి ఆర్థిక భద్రత కల్పిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ (డిసిఎంఎస్) బండి రామకృష్ణతో కలిసి నగరంలోని 12వ డివిజన్ నోబుల్ కాలనీలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి స్వయంగా పింఛన్లు అందించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.200 ల పింఛన్ మొత్తాన్ని ఒకేసారి రూ.2 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పింఛనుదారులను ఆర్థికంగా ఆదుకుందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న అభాగ్యులకు రూ.15 వేలు పింఛన్ అందించి వారి జీవితాలకు అండగా నిలబడిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 64 లక్షల మందికి ఈ సాయం ఆంధ్రప్రదేశ్‌లో లభిస్తోందని అన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద మూడు కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం కింద 68 లక్షల మంది విద్యార్థులకు దాదాపు రూ.10 వేల కోట్ల నిధుల జమ, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పీఎం కిసాన్ తో కలిపి తొలి విడతగా రూ.7 వేలు అందించామని, త్వరలో మరో విడతగా రూ.7 వేలు అందించనున్నామని మంత్రి తెలిపారు.



ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో వెలుగునింపుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరవేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందన్నారు. ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా, పేదల కష్టాలు తగ్గించేలా పాలన సాగుతోందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ మెంబర్ లంకె నారాయణ ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ లోగిశెట్టి వెంకట స్వామి, 12వ డివిజన్ ఇంచార్జ్ బొమ్మిడి శ్రీరాములు, మాదివాడ రాము తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనుభవం, జ్ఞానం, సలహాలు సమాజ నిర్మాణానికి విలువైనవని



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వృద్ధుల అనుభవం, జ్ఞానం, సలహాలు సమాజ నిర్మాణానికి విలువైనవని, వారు కుటుంబాలు, సమాజాలలో సాంప్రదాయ విలువలను, సంస్కృతిని నిలబెట్టడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వయోవృద్ధులను, వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులను సన్మానించారు. అనంతరం తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007 గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు సమాజ నిర్మాణానికి కీలకమైనవారే అయినప్పటికీ వారి పాత్ర, గౌరవం, ఆధునికత, సామాజిక మార్పుల కారణంగా క్షీణిస్తోందన్నారు. వారిని సమాజ నిర్మాణ కారకులుగా పరిగణించడానికి, వారిని గౌరవించడం, వారి అనుభవాన్ని ఉపయోగించుకోవడం, వారి మానసిక, శారీరక శ్రేయస్సును పెంపొందించడం చాలా అవసరం అన్నారు. విలువలు లేని సమాజం కూలిపోతుందని, సమాజంలో విలువలు పెంపొందించడానికి వృద్ధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, కుటుంబాలలో వారి మనవళ్లు మనవరాళ్లకు బలవంతంగానైనా నైతిక విద్య, జీవిత పాఠాలు నేర్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు ప్రతిఒక్కరికీ అందేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిఎస్టి 2.0 సంస్కరణల ప్రచార కమిటీ సభ్యులతో సమావేశమై విస్తృత ప్రచారానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కిరాణా సామాగ్రి, ఆరోగ్యం జీవిత బీమా, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలు, స్టేషనరీ, ఎలక్ట్రానిక్, రవాణ, వ్యవసాయ పరికరాలు, రోజువారీ నిత్యవసరాలు తదితర వస్తువులు తగ్గించిన జిఎస్టి ధరలతో తక్కువ ధరకే పొందవచ్చన్న విషయాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. దీనికోసం తొలిగా పట్టణ ప్రాంతంలో ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అక్కడ వివిధ శాఖలకు సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఆ కార్యక్రమంలో ఆయా శాఖలు గతంలోని ధరలకు జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన ధరలను ప్రజలకు వివరించి అవగాహన కలిగించాలని సూచించారు. దీనిపై ప్రచార కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టి కార్యచరణ రూపొందించాలని జేసీ అధికారులకు సూచించారు. సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ కల్పన, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, ఈవెంట్ మేనేజర్ జెమిని ఆనంద్, డిఆర్డిఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, సాయిబాబు, డిపిఒ డాక్టర్ జే అరుణ, ఐ సి డి ఎస్, విద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ఎన్‌టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత





**విజయవాడ, మేజర్ న్యూస్ :** పేద ప్రజల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఎన్‌టీఆర్ భరోసా ద్వారా పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, పేదరికం లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ అర్బన్ 14వ వార్డు పుట్టా రోడ్ ప్రాంతంలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను స్వయంగా కలిసి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవకతవకలకు తావులేకుండా అత్యంత పారదర్శకత జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్లవద్దే అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా 2,29,874 మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ క్యాటగిరీల పెన్షన్లకు సంబంధించి రూ. 99 కోట్ల 27 లక్షల మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.




## అతిపెద్ద ఆఫర్లతో సామ్‌సంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ ఏఐ మ్యాజిక్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు స్వాగతం పలుకుతోంది. ఈ అతిపెద్ద షాపింగ్ ఈవెంట్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ సందర్భంగా ఆకర్షణీయమైన ధరలకు కృత్రిమ మేధస్సు (ఏఐ) శక్తిని అనుభవించాల్సిందిగా ఆహ్వానిస్తోంది. సామ్‌సంగ్ విస్తృత ఏఐ ఆధారిత టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, స్మార్ట్‌ఫోన్లు, మానిటర్లు, సౌండ్ పరికరాలు, మరిన్నింటిలో ప్రత్యేకమైన పండుగ ఆఫర్లతో, ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ అనేది వినియోగదారులకు రోజువారీ జీవితాన్ని మార్చే సామ్‌సంగ్ యొక్క తెలివైన పర్యావరణ వ్యవస్థకు అప్‌గ్రేడ్ అవ్వడానికి పరిపూర్ణ అవకాశం. ముఖ్యంగా జీఎస్టీ తగ్గింపు తరువాత తగ్గిన కొత్త ధరలు ఇప్పుడు ఏసీలు, టీవీలు, మానిటర్లలో కూడా లభ్యమవుతున్నాయి.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో 33వ వార్షిక మహోత్సవములు

**నాగాయలంక అక్టోబర్ 1 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలోని దేవిశ్రీ పార్వతీ సమేత కన్యకా పరమేశ్వరి సమన్విత శ్రీ నగరేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగముగా ఈ రోజు కన్యకా పరమేశ్వరి అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దిని దేవి గా,శ్రీ దుర్గా అమ్మవారిని దుర్గాదేవిగా, విశేష అలంకరణ చేసినారు.పూజా కార్యక్రమంలో పీటల మీద శ్రీ కొల్లూరి లక్ష్మీ గోపాలరావు దంపతులు కూర్చుని వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. కార్యక్రమంలో భాగముగా విశ్వంశెట్టి.శ్రీధర్ దంపతులు ప్రసాద వితరణ చేసినారు.ఈ కార్యక్రమానికి దేవస్థానం కమిటీ,పెద్దలు చిటా సాంబశివరావు చిట్టా.శివ నాగేశ్వరరావు తాడికొండ సత్యన్నారాయణ చిట్టా వీర అన్న పూర్ణయ్య, వంకాయల రాజేష్, చిట్టా.శేఖర్ పాల్గొని పూజా కార్యక్రమాలు వీక్షించినారు.

## అనారోగ్య కారణాలతో బాధపడుతున్న దాసి నాగేశ్వరరావుకు చెన్ను ఆర్థిక సహాయం



**చల్లపల్లి మేజర్ న్యూస్:** అనారోగ్య కారణాలతో బాధపడుతున్న దాసి నాగేశ్వరరావుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెన్ను రంగారావు, స్నేహితుడు ఏలూరు శ్యామ్ మోహన్ లు ఆర్థిక సహాయం చేశారు. చల్లపల్లి మండలంలోని వక్కలగడ్డ గ్రామానికి చెందిన దాసి నాగేశ్వర రావు గత కొద్ది నెలల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, తన గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న రంగారావు తన స్నేహితుడు ఏలూరు శ్యామ్ మోహన్‌లు సంయుక్తంగా 5 వేల రూపాయల నగదును బుధవారం బాధితుడు నాగేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో వక్కలగడ్డ పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ఆలూరి బాబురావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మద్దాల వీరాస్వామి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ కరీముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో పెడన మున్సిపాలిటీకి ఏ గ్రేడ్



**పెడన,మేజర్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం మున్సిపాలిటీ,కార్పొరేషన్లకు గ్రేడ్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పెడన మున్సిపాలిటీకి పన్నుల వసూళ్లలో ఏ గ్రేడ్ వచ్చిందని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో పెడన మున్సిపాలిటీకి ఏ గ్రేడ్ వచ్చిందని చెబుతూ రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు కార్పొరేషన్లకు మాత్రమే ఈ గ్రేడ్లు ఇచ్చిందని ఆస్తి పన్ను నీటి పన్ను డిమాండ్ వృద్ధిరేటు మెరుగ్గా చూపించి ఏ గ్రేడ్ సాధించి అందరి మన్ననలను పొందామన్నారు. వృద్ధిరేటుకు సంబంధించి పెడన మున్సిపాలిటీకి ఆస్తి పన్ను 35.84% నీటి పన్ను 17.51 శాతం డిమాండ్ 4.61 శాతం పెరిగిందని పేర్కొన్నారు. అంతేగాక గత ఏడాది కూడా పన్నులు వసూళ్లలో పెడన టాప్‌లో ఉందని తెలిపారు. కార్యాలయ సిబ్బంది కృషివల్లే ఇది సాధ్యమైందని అంతేగాక అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఆదాయం ఇంకా మెరుగుపడుతుందని దీంతో పట్టణ అభివృద్ధి చేయడానికి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## వెనుకబాటుకు ఏకైక కారణం నక్సలిజం




**విజయవాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు అమిత్ షా ఇటీవల 'భారత్ మంథన్-2025 ప్రధాని మోదీ నాయకత్వంలో నక్సల్ రహిత భారతదేశం, ఎర్ర ఉగ్రవాదం నిర్మూలన' అనే అంశంపై జరిగిన సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా, వెనుకబాటుతనమే వామపక్ష తీవ్రవాదానికి మూల కారణమని ప్రచారం చేసేవారు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని షా స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ నక్సలిజం సమస్యను ఎప్పుడూ తీవ్రంగా పరిగణించలేదని కూడా దేశ ప్రజలకు తెలుసు. కొన్నిసార్లు ఓటు-బ్యాంకు రాజకీయాల వల్ల, మరికొన్నిసార్లు సైద్ధాంతిక రాజీల వల్ల, నక్సలిజాన్ని నేరుగా సవాలు చేయడానికి బదులుగా దానికి అవకాశం కల్పించారు. వామపక్ష పార్టీల ద్వంద్వ వైఖరి కూడా ఈ మహమ్మారిని పోషించింది. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి రాక ముందు, వామపక్షాలు నక్సలిజానికి స్వేచ్ఛనిచ్చాయి. వారు అధికారంలోకి వచ్చాక, దానిని నిర్మూలించారు. ఇది వారి రాజకీయ స్వార్థం నెరవేరినప్పుడు, నక్సలిజం వారికి పనికిరాకుండా పోయిందని చూపిస్తుంది. అభివృద్ధి లేకపోవడానికి అసలు కారణం వెనుకబాటుతనం కాదని, సాయుధ తీవ్రవాదమేనని ఇది స్పష్టం చేస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, వచ్చే ఏడాది మార్చి 31 నాటికి భారతదేశం నక్సలిజం నుండి విముక్తి పొందుతుందని అమిత్ షా అన్నారు.

## 270కి పైగా పట్టణాల్లో అమెజాన్ ఫ్రెష్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా దేశవ్యాప్తంగా 270కి పైగా పట్టణాలకు అమెజాన్ ఫ్రెషన్ ను విస్తరింపజేస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. తాజా పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, గృహావసర వస్తు సామాగ్రులు, స్థానికంగా ప్రజలు మెచ్చిన వస్తువులతో సహా దైనందిన అవసరాలకు కావలసిన వస్తువులను భారతదేశవ్యాప్తంగా లక్షలాది కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావటానికి అమెజాన్ కట్టుబడి ఉన్నదనటానికి ఈ మైలురాయి నిలువుటద్దం. కొత్తగా చేరిన పట్టణాల్లో, ఉత్తరాదిన గోరఖ్ పూర్, డెహ్రాడూన్, జాలంధర్, జిర్కాపూర్.. దక్షిణాదిన కోయంబత్తూర్, నెల్లూరు, హస్సన్, కొడగు, వరంగల్, విజయనగరం, వెల్లూర్, తిరుపతి, కొట్టాయం, కోల్లం, హుబ్లి.. తూర్పున జమ్షెడ్పూర్, ఆసన్‌సోల్, ఇంకా దుర్గాపూర్.. ఇంకా మరెన్నో ఉన్నాయి. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా కస్టమర్లు, కేవలం రూ.1తో ప్రారంభమయ్యే డీల్స్, పండుగ ఆఫర్లను పొంది, తమ పండుగ గ్రోసరీ షాపింగుపై గరిష్ఠంగా రూ.400ల క్యాష్ బ్యాక్ తో అదనపు సొమ్మును ఆదా చేసుకోవచ్చు.

## పండుగ సీజన్ కోసం 4 గంటల ఇన్‌స్టాలేషన్, డెమో సర్వీస్‌ను ప్రారంభించిన సామ్‌సంగ్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ వినియోగదారులకు సజావుగా, ఆందోళన లేని పండుగ షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన తన నాలుగు గంటల సూపర్ ఫాస్ట్ ఇన్‌స్టాలేషన్, డెమో సర్వీస్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం కింద వినియోగదారులు అభ్యర్థనను నమోదు చేసిన నాలుగు గంటల్లోపు తమ సరికొత్త సామ్‌సంగ్ ఉత్పత్తులను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. 'పండుగలు అంటే సెటప్‌ల కోసం వేచి ఉండటం కాదు. కలిసికట్టుగా వేడుక చేసుకోవడం. మా నలుగు గంటల సూపర్ ఫాస్ట్ ఇన్‌స్టాలేషన్, డెమో సర్వీస్‌తో, మేం మా కస్టమర్ల సమయం, సౌలభ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇది మా సర్వీస్ బృందాల నైపుణ్యంతో ప్రతి కొత్త కొనుగోలు అదే రోజు సిద్ధంగా ఉండేలా చేస్తుంది' అని సామ్‌సంగ్ ఇండియా కస్టమర్ శాటిస్ఫ్యాక్షన్ వీపీ సునీల్ కుటిన్హా అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : కోడికూయక ముందే కానూరు గ్రామంలో అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టి విజయవంతంగా పూర్తి చేసినట్లు కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. పెన్షన్ల పంపిణీలో భాగంగా బుధవారం గోపు సత్యనారాయణ వృద్ధులకు వికలాంగులకు స్పాట్ పింఛన్ల పంపిణీ చేసారు. "గోపు" మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయలు నుండి 4000 రూపాయలకి ఒకేసారి పెన్షన్ పెంచి పేద ప్రజల గుండెల్లో దేవునిగా నిలిచారని పింఛన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను, కూటమి ప్రభుత్వాన్ని ఆరాధిస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా ఊరట పొందుతున్నారన్నారు.. ప్రతి పింఛన్ మీ భరోసా – ప్రతి రూపాయి మీ అండ అన్నారు.సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణ స్థాయిని మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. పంచాయతీ సెక్రటరీ శ్రీహరి, పీతా రాము, బి.ఏడుకొండలు, ఈ.సత్యనారాయణ, మోపిదేవి కృష్ణ, బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, అయ్యప్ప, గ్రామ సచివాలయ సిబ్బంది అధికారులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దూకేశ్వర రావును పరామర్శించిన రాధా రంగా మిత్రమండలి, కాపు సంఘ నాయకులు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం రాధా రంగా మిత్రమండలి నాయకుడు చలమలశెట్టి దూకేశ్వరరావును బుధవారం రాధారంగా మిత్రమండలి, కాపు సంఘ నాయకులు పలువురు పరామర్శించారు. భీమవరంలో 10వ తరగతి చదువుతున్న దూకేశ్వరరావు కుమారుడు వేణు అక్షయ్ (15) విద్యుత్ షాక్కు గురై హఠాన్మరణం చెందాడు. మృతుడు అక్షయ్ దూకేశ్వరరావుకు ఏకైక సంతానం. తనయుడు చనువు చాలించడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. బుధవారం రాధా రంగా మిత్రమండలి నాయకులు దూకేశ్వరరావును చిలకలపూడి లోని ఆయన ఇంటి వద్ద కలిసి ఓదార్పునిచ్చారు. అక్షయ్ చిత్రపటానికి నివాళులర్పించి దూకేశ్వరరావు కుటుంబానికి ధైర్యం చెప్పారు. అక్షయ్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరనిలోటని దేవుని నిర్ణయానికి మానవులు తలవంచక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. దూకేశ్వర రావును కలిసి పరామర్శించిన వారిలో కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, మిత్రమండలి నాయకులు కేపీ నాయుడు, సిహెచ్, రమణయ్య, సిహెచ్, రంగనాథ్ రావు (నల్లా స్వామి), శివకుమార్, చలమలశెట్టి కార్తీక్, ప్రకాశం. చలమలశెట్టి గాంధీ బాబ్జి, చలమల శెట్టి శ్రీనివాసరావు, సుందరం, పలు కాపు సంఘాల నాయకులు ఉన్నారు.

## పింఛన్ల పంపిణీ ప్రారంభించిన గురుమూర్తి



తోట్లవల్లూరు మేజర్ న్యూస్ : రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మండల కేంద్రమైన తోట్లవల్లూరులో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఉదయం నుండి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురుమూర్తి పాల్గొన్నారు. స్థానిక వీఆర్వో, వీఆర్ఏ, సచివాలయ సిబ్బందితో కలిసి గురుమూర్తి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తటుకూరి రమణ, వల్లూరు రాంబాబు, ముసుగు అఖిల్, వల్లూరు రమేష్, అబ్దుల్ ఇర్ఫాన్, జుజ్జువరపు పద్మజ, వీరంకి కృష్ణ, పామర్రు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లూరు కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయదశమి స్ఫూర్తితో సద్గుణాల మార్గంలో ముందుకు సాగాలి

**విజయదశమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు**

**ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా విజయవాడ రూపుదిద్దుకుంటోంది**

**విజయవాడ ఉత్సవ్‌తో నగరాన్ని జాతీయ స్థాయి వేదికగా నిలపాలని సంకల్పం**

**ధర్మం, సత్యం, న్యాయం ఎప్పుడూ గెలుస్తాయన్న సందేశమే విజయదశమి**

**ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ అక్టోబరు 1 మేజర్ న్యూస్ : విజయదశమి సందర్భంగా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలను ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది చెడుపై మంచి గెలిచిన పర్వదినం. ధర్మం, సత్యం, న్యాయం ఎప్పుడూ విజయాన్ని సాధిస్తాయన్న శాశ్వత సత్యాన్ని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుంది. ప్రతి ఒక్కరూ విజయదశమి స్ఫూర్తితో ముందుకు సాగి, సద్గుణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ మేరకు బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని అభివృద్ధి–సంక్షేమాల దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా పింఛన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి పథకం, వంటి సంక్షేమ పథకాలతో మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, రైతుల సామాజిక భద్రతను ప్రభుత్వం మరింత బలపరుస్తోందన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పిస్తూ విజయదశమి పర్వదినం సందర్భంగా అక్టోబర్ 4న వాహన మిత్ర పథకం కింద ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేయనుందని ఎంపీ తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి ఫలితంగా విద్య, ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు, రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధి, సాంకేతికత ఆధారిత పాలన వంటి అంశాలతో నూతన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరుగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విజయవాడ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అడుగులు భవిష్యత్తులో ప్రజలకు మరింత ఉపయుక్తమవుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను స్ఫూర్తిగా తీసుకొని, విజయవాడ నగరాన్ని జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలిపేందుకు ఆధ్యాత్మిక, పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా "విజయవాడ ఉత్సవ్" ను ప్రజల భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

జి.కొండూరు మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జి.ఎస్.టి 2.0 ధరలతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రజలను కోరారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఎస్.టి తగ్గింపుపై ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించేలా బుధవారం ర్యాలీ నిర్వహించారు.



రైతులకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సూపర్ మార్కెట్, ఎలక్ట్రానిక్ షాపులలో ఉన్న వస్తువుల ధరలు తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువుల అందుబాటులోకి వచ్చాయని ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి సుమారు రూ.15,000 ఆదా అవుతుందన్నారు. వ్యాపారులకు అమ్మకాలు పెరుగుతాయని అన్నారు. సూపర్ జి.ఎస్.టి, సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు లాభం కలుగుతుందన్నారు. రైతులకు, వ్యవసాయ రంగంలోని వారికి ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12% నుండి 5%కి తగ్గించినట్లు వెల్లడించారు. దీనివల్ల అన్నదాతల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని, ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ విధానం మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన జీఎస్టీ వల్ల ప్రజలకు ఎంతో వెసులుబాటు కలిగింది



పెదన, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు విచ్చేశారు.ఈ మేరకు మండల పరిధి పెనుమల్లి గ్రామంలో గల సచివాలయంలో రైతులతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని రెండు స్లాబులుగా మార్చడంతో రైతులకు ప్రజలకు సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు హామీలను కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తుందని సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని రాష్ట్రమంతా అమలుపరచడంతో వారికి ఎంతో మేలు జరిగిందని చెబుతూ దానివల్ల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. అలాగే విద్యుత్కు సంబంధించిన ట్రూ అప్ చార్జీలు కూడా రద్దు చేస్తుందని స్పష్టం చేశారు. వైసిపి హయాంలో విద్యుత్తు చార్జీలు ఆరుసార్లు పెంచారని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని విద్యుత్ చార్జీలు పెంపు విస్మరించుకున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ చైర్మన్ నారాయణరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఒకపక్క సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ మరోపక్క సూపర్ జీఎస్టీ సంస్కరణ తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా దోహదపడుతుందన్నారు. అంతేగాక ఈ నూతన జీఎస్టీ వల్ల 12 నుండి 5 శాతం వరకు తగ్గటంతో రైతులకు దానికి సంబంధించిన పరిముట్లు కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. దీనివల్ల రైతులకు ఎంతో డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. అనంతరం ఎన్ డి ఏ కూటమి పార్టీల నేతలు, అధికారులతో కలిసి గ్రామంలో దుకాణాలకు, గృహాలకు వెళ్లి వ్యాపారులకు, రైతులకు, ప్రజలకు జి ఎస్ టి వల్ల చేకూరే ప్రయోజనాలను, స్లాబ్స్ వస్తువుల రేట్ల పై పొందే ఆదాను కరపత్రాలను అందజేస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జ నగేష్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు, ఊస వెంకయ్య, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారి, సచివాలయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, తదితరులు ఉన్నారు.

# మహిషాసుర మర్ధనీదేవిగా శ్రీ కొండలమ్మ అమ్మవారు







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది.22.09.2025 నుండి 02.10.2025 వరకు శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవములలో భాగముగా బుధవారం ఆశ్వయుజ శుద్ధ నవమి తాత్కాల దశమి (మహర్నవమి) సందర్భముగా శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనము ఇవ్వటం జరిగినది. ఈరోజు ఉదయం ప్రాతఃకాలార్చన, ఉ గం. 9.00 ల నుండి శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, సమస్త నరఘోష నివారణకు, శత్రుఘోష నివారణ కు శ్రీ ప్రత్యంగిర, శ్రీ బగళా హవనములు చేసినారు. పూజ అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగినవి. శ్రీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకరణలో దర్శించుకొనినారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఎక్స్-అఫీషియో మెంబర్ రుద్రపాక శరత్చంద్ర శివ సంతోష్ శర్మ శ్రీ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాట్లను పర్యవేక్షించి కుంకుమ పూజ, హోమములో పాల్గొనినారు. ఉదయం గం.11.30 ని.లకు సరే శివశక్తి అయ్యప్ప స్వరార్చన వారిచే ఆర్కెస్ట్రా భజన మధ్యాహ్నం 1.00 లకు శ్రీ రాధాకృష్ణ భక్త సమాజం చింతలమడ వారిచే భజన, మధ్యాహ్నం 3.00 లకు శ్రీ సరస్వతి కోలాటం భజన మండలి గుడివాడ వారిచే కోలాటం, కార్యక్రమాలు జరిగినవి. రాత్రి గం.7.30 ని.లకు అభినయ నాట్య అకాడమి, కూచిపూడి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి గం.8.30 ని.లకు మచిలీపట్నం సాంస్కృతిక విభాగం వారిచే శ్రీ కృష్ణ రాయభారం (పడకసీను)ప్రదర్శన, శ్రీ సత్యహరిశ్చంద్ర (కాటిసీను) ప్రదర్శనలు జరిగినవి. రాత్రి గం.9.30 ని.లకు జైశ్రీ విజయ నాటక మండలి వారిచే దేవనర్తకి నాటకం ప్రదర్శన జరిగినవి. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు సందర్భముగా విచ్చేయు భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలుగకుండా దేవస్థానము పరిసర ప్రాంతములలో పారిశుధ్య కార్మికులతో బ్లీచింగ్ చల్లించడమైనది. మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్ వారితో ఫ్రీ మెడికల్ క్యాంప్‌లు, అగ్ని మాపక శాఖ వారిచే తగు ముందస్తు జాగ్రత్త ఏర్పాటు చేసారు. కుచికాయలపూడి వాస్తవ్యులు పొట్లూరి ఈశ్వరరావు రూ.10,005/- లు శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విరాళము సమర్పించినారు. ఆన్లైన్ ద్వారా విరాళములు సమర్పించే భక్తులు ఇండియన్ బ్యాంకు SB A/C No.587422559, IFSC Code:IDIB000V049, నకు పంపవలసినదిగా కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు కోరినారు.

**నేడు విజయదశమి :** ది: 02.10.2025 వ తేది గురువారం విజయదశమి సందర్భముగా శ్రీ అమ్మవారికి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణ జరుగును. ఉదయం గం.9.00 ల నుండి శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, అనంతరము సమస్త విజయప్రాప్తికి "శ్రీ లలిత, రుద్ర హవనములు" జరుగును. సాయంత్రము గం.5.30 ని.లకు శమీపూజ ఊంజల సేవ, పంచహారతులు, మంత్ర పుష్పములు, చతుర్వేద స్వస్తి అనంతరము తీర్థ ప్రసాద వితరణ జరుగును.

## జీఎస్టీ సేవింగ్స్‌పై అవగాహన అవసరం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** పాత మండల ఆఫీస్ ఏరియాలో రేషన్ షాప్ వద్ద జీఎస్టీ సేవింగ్స్‌పై తగ్గిన ధరలు అనుసరించి జరిగిన ఉపయోగాలు వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పొట్లూరి రవి కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని రంగబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు యెనిగళ్ళ నాగేశ్వరరావు, సాయి, వల్లూరిపల్లి వెంకటేశ్వరావు టీడీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి ఎజెవెల్ నరసింహారావు పాల్గొన్నారు.

## మంచంపై రోగులకు ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు గుడ్లవల్లేరులో బుధవారం పంపిణీ చేశారు. వృద్ధులకు, వికలాంగులకు, విభిన్న ప్రతిభావంతులకు, మంచంపై లేవలేని స్థితిలో వున్న రోగులకు పెన్షన్ పంపిణీ విఆర్వో శాయన ప్రకాష్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటివద్దే పంపిణీ చేసారు. సదరు పెన్షన్లను గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, టీడీపీ నాయకులు ఏఎంసి చైర్మన్ పొట్లూరి రవి కుమార్, గుడ్లవల్లేరు గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని రంగబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు యెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లూరిపల్లి వెంకటేశ్వరరావు, సాయి, ప్రభుత్వ అధికారులు ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, కార్యదర్శి ఎజెవెల్ నరసింహారావుల చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ జరిగింది.

## దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దంపతులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయదశమి శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు సతీసమేతంగా, బంధు మిత్రులతో విజయవాడలో ఇంద్రకీలాద్రిపై మహిషాసురమర్దిని అలంకారంలో ఉన్న దుర్గాదేవిని బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో వారిని సాదరంగా స్వాగతించారు. వేదపండితులు ఆశీర్వదించి, అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయదశమి దసరా పండుగ ప్రతి కుటుంబంలో సంతోషాన్ని, శుభాలను నింపాలని ఆకాంక్షించారు. అమ్మవారి అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# రైతుల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం




**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్ పేర్కొన్నారు. మండలంలోని పోలిశెట్టిపాడు గ్రామంలో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అనేక రకాలుగా మేలు చేకూరుస్తూ సూపర్ గిఫ్ట్ ఇచ్చిందన్నారు. వ్యవసాయ యంత్రాలపై జీఎస్టి 12% నుంచి 5% శాతానికి తగ్గించి రైతు జీవన ప్రమాణాలు మెరుగు చేయడం, ఆదాయాన్ని రెట్టింపు చేస్తుందన్నారు. వ్యవసాయ ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు టైర్లు విడిభాగాలు, వ్యవసాయ డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు బిందు సేద్యం ద్వారా రైతులకు వివిధ పంటల్లో ప్రయోజనాలు చేకూర్చుతూ వీటన్నిటిపై 12% నుంచి 5 % తగ్గించి రైతులకు జీఎస్టీ ప్రయోజనాలను అందిస్తుందన్నారు. వ్యవసాయం అనుబంధ రంగాలకు ఉపయోగించే పనిముట్లపై ఐదు శాతం జీఎస్టీ మాత్రమేనని అంతేకాకుండా కొత్త జీఎస్టీ వలన మిరప, మొక్కజొన్న వేసే రైతులకు హెక్టారుకు సుమారు 5000 రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, పిఏసిఎస్ అధ్యక్షులు తుమ్మూరు శ్రీనివాస్ రెడ్డి, రైతు సేవా కేంద్రం వి హెచ్ ఎ బి సదాశివరావు, సచివాలయ పంచాయతీ సెక్రెటరీ రజనీ, మల్లెల్లి శ్రీనివాసరావు, అత్తునూరు సతీష్ రెడ్డి, పలగాని నారాయణ,, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


## మెగా డీఎస్సీ అభ్యర్థులు ఎంపిక పట్ల కొల్లి నాగేశ్వరరావు హర్షం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో మొట్టమొదటి పథకంగా మెగా డీఎస్సీ నిర్వహించి రాష్ట్రంలో 15941 పోస్టులు నియామక పత్రాలు అందజేయడం ఆనందదాయకంగా ఉందని రాష్ట్ర బిజెపి విభాగం టీచర్ సెల్ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా టీచర్ పోస్ట్ ఉద్యోగాలకు ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇది చక్కటి సువర్ణావకాశమని ఆయన తెలిపారు సూపర్ సిక్స్ పథకాలలో మొట్టమొదటి పథకంగా డీఎస్సీ నిర్వహించి 15941 ఉద్యోగాలు నియామక పత్రాలు ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం ఇది శుభ పరిణయం అన్నారు డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు రాష్ట్ర బిజెపి విభాగం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లి నాగేశ్వరరావు ప్రత్యేకంగా వారికి అభినందనలు తెలియజేశారు.

# మైలవరం నియోజకవర్గంలో 42,265 మందికి రూ.18.31 కోట్ల పింఛన్లు

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 42,265 మందికి రూ.18.31 కోట్ల పింఛన్ సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో, జక్కంపూడిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, కూటమి నేతలు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. రెడ్డిగూడెం మండలంలో 7201 మందికి రూ. 3,07,15,000లు, మైలవరం మండలంలోని 9584 మందికి రూ.4,13,67,000లు, విజయవాడ రూరల్ మండలంలోని 6917 మందికి రూ.3,01,10,500లు, జి.కొండూరు మండలంలోని 8540 మందికి రూ.3,63,90,500లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 4774 మందికి రూ.2,13,86,000లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5249 మందికి రూ.2,31,37,500లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత దంపతులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అంకెం దంపతులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో మహర్నవమి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దంపతులను శాలువాతో సత్కరించి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## డిటి పాలెంలో శరన్నవరాత్రి మహోత్సవాలు



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణం 19వ వార్డు దక్షిణ తెలుగుపాలెంలో దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమ వద్ద బుధవారం భక్తిపూర్వకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం వార్డు కౌన్సిలర్ సిరివెళ్ళ జెయేష్ ఆధ్వర్యంలో బారి అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదానంలో సుమారు 2 వేలమంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## గూడూరు ఎంపీడీవోగా శైలజా కుమారి



**పెడన /గూడూరు,మేజర్ న్యూస్:** గూడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) పి.శైలజా కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నియామకానికి సంబంధించి జిల్లా పరిషత్ సీఈవో కన్నమ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు బంటుమిల్లి ఈఓపిఆర్డీగా సేవలు అందించిన శైలజా కుమారి, పదోన్నతిపై గూడూరు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడం విశేషం. మండల అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. నూతన ఎంపీడీవో శైలజా కుమారికి తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అయ్యప్ప భక్తుల మండల సంఘం అధ్యక్షులుగా మురళీమోహన్



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం (ఏబిఏబిఎస్) ఏ.కొండూరు మండలం మండల శాఖ అధ్యక్షుడుగా కేదాసి మురళీమోహన్‌ను నియమించినట్లు అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాండ్రాసి పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మురళీమోహన్ మాట్లాడుతూ నిత్యం అయ్యప్ప భక్తుల సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అఖిలభారత అయ్యప్ప భక్తుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాండ్రాసి పెంచలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ యంత్రపరికరాలపై జీఎస్టీ మార్పులపై రైతులకు అవగాహన



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురజాడ గ్రామంలో వ్యవసాయ శాఖ గన్నవరం సహాయ సంచాలకులు సునీల్, మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి వ్యవసాయ యంత్రపరికరాలపై జీఎస్టీ మార్పుల గురించి బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీని 5శాతానికి తగ్గించడం వల్ల రైతులకు పెట్టుబడి భారం గణనీయంగా తగ్గుతుందని వారు తెలిపారు. ఈ జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు రైతులందరికీ పూర్తిగా అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. రైతులు కూడా ఈ అవకాశాన్ని నిర్వహించుకుని వ్యవసాయ యంత్ర పరికరాలను కొనుగోలు చేసుకోవాలని వారు సూచించారు.

# జీఎస్టీ సవరించడం వల్ల పేదలకు మేలు : యార్లగడ్డ



**గన్నవరం, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జీఎస్టి పన్ను తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ప్రతినెలా రూ.15 వందల రూపాయల వరకు ఆదావుతుందన్నారు. గడిచిన మూడు నాలుగు రోజుల్లో తాను పలు దుకాణాలలో విక్రయాలను పరిశీలించి కొనుగోలు దారులు, విక్రయదారులతో మాట్లాడగా పన్ను తగ్గింపు వల్ల వస్తువులు రేట్లు తగ్గినట్లు చెప్పారన్నారు. సరుకుల ధరలు తగ్గటం వల్ల కొనుగోళ్ళు పెరిగాయని తద్వారా వ్యాపారం పెరిగినట్లు తెలిసిందన్నారు. గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకుగాను కేసరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కాఫీ షాప్ ను ప్రారంభించినట్లు వెంకట్రావ్ వివరించారు. గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. క్రికెట్ బాక్సు ఏర్పాటు ద్వారా గ్రామాల్లో యువకులకు క్రికెట్ ఆడుకునేందుకు వీలు కలుగుతుందని ఇదే సమయంలో పంచాయతీ ఆదాయం వస్తుంది అన్నారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో కొందరు అధికారులు సమస్యల పరిష్కారం పట్ల అలసత్వం వహిస్తున్నారని అలసత్వాన్ని వీడాలని యార్లగడ్డ హెచ్చరించారు. ప్రతి నెల ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు యార్లగడ్డ తెలిపారు. పింఛన్ల పంపిణీ అనంతరం కేసరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుంభకోణం కాఫీ షాప్ ను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొడ్డళ్ళ చిన్న రామారావు, చిరుమామిళ్ల సూర్యం, బచ్చుల బోసు, గూడపాటి తులసి మోహన్, ఎం ఎల్ వి ప్రసాద్, సర్పంచ్ చేబ్రోలు మౌనిక, ఈవో ప్రసాద్, అన్నే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఉపశమనం

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** జీఎస్టీ తగ్గింపు వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని అలాగే వ్యాపారస్తులకు అమ్మకాలు పెరగడం ద్వారా లాభాలు గడిస్తారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండల పరిధిలోని గరికపర్రు గ్రామంలో నిర్వహించిన జీఎస్టీ పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు మేలుకలిగించే చారిత్రాత్మక అడుగు అని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో సాధారణ కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని, ముఖ్యంగా కూలీలు, రైతులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజల జీవన వ్యయాలు తగ్గుతాయన్నారు. ఇదే సమయంలో వ్యాపార రంగం ఊపిరి పీలుస్తుందని, ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో వస్తువుల ధరలు తగ్గి వినియోగదారులకు లాభం చేకూరుతుందని వివరించారు. అనంతరం గ్రామంలో చిన్న వ్యాపారులు, రైతులు, మహిళా సంఘాలతో సమావేశమై జీఎస్టీ తగ్గింపుతో కలిగే లాభాలను సులభమైన భాషలో వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, పలువురు స్థానిక కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిట్టూర్పులో అట్టహసంగా మురళీ కోలాటం పోటీలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు జిల్లాల స్థాయి మురళీ కోలాటం పోటీలను మంగళవారం ఆహ్లాద వాతావరణంలో పోటా పోటీగా సాగాయి. ఈ వివిధ ప్రాంతాల నుంచి మూడు మురళీ కోలాటం బృందాలు పాల్గొనగా కోసూరివారిపాలెం గ్రామానికి చెందిన అనంత కోటి మురళీ కోలాట సమాజం అద్భుతమైన ప్రదర్శన చేసి భక్తుల, ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. తాళం భజన పోటీలు కూడా కొనసాగుతున్నాయి. కొడాలి పీఏసీఎస్ ఛైర్పర్సన్ గుత్తికొండ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పడుగు ప్రభాకర్, పి.శ్రీనివాసరావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దాసరి సతీష్, యలవర్తి వంశీ, వేములపల్లి సుధీర్, పరుచూరి వెంకటేశ్వరరావు, వాకా రాకేష్, గుత్తికొండ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు రాయితీ కొరకు ఆక్వా చెరువులకు లైసెన్స్ పొందాలి

### మత్స్య శాఖ సహాయ పర్యవేక్షకుల స్వామి శేఖర్ రావు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాలలో ఆక్వా చెరువులకు విద్యుత్తు రాయితీ కొరకు. లైసెన్స్ పొందవలెననీ మత్స్య శాఖ సహాయ పర్యవేక్షకుల స్వామి శేఖర్ రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా మత్స్య శాఖ అధికారి మచిలీపట్నం వారి ఆదేశానుసారం ప్రస్తుతం ఆక్వా సాగు జరుగుతున్న చెరువులు అన్నియు ఏ పి రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ చట్టం 2020 ద్వారా నమోదు చేసుకోవాలనన్నారు. అట్టి విధానం లో లైసెన్సు పొందిన రైతులకి మాత్రమే ప్రభుత్వం వారు అందించు ఆక్వా చేరువులకు విద్యుత్తు రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఘంటసాల మండలం లో సుమారు 187.48 ఎకరాల విస్తీర్ణం లో ఆక్వా సాగు జరుగుతున్నను కేవలం 54.3 ఎకరాల విస్తీర్ణం మాత్రమే రిజిస్టర్ అయింది అని, ఇటీవలి కాలం లో ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ శాసన మండలి లో ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025 ను అనుసరించి గతం లో లైసెన్సు పొందిన 123.36 ఎకరాల చేరువులకు కూడా ఎండార్స్మెంట్ చేసుకొనుటకుగాను వెసులుబాటు కల్పించినారు. రైతులందరూ మీ యొక్క చెరువులను ఏపిఎస్ఎడిఏ ద్వారా రిజిస్టర్ చేయాలని స్వామి శేఖర్ రావు పేర్కొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, నన్నపనేని సదాశివరావు

### టీటీడీ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** ఇరు తెలుగు రాష్ట్రాలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్లా అన్నారు. బుధవారం ఇతర బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, టి. జానకి దేవి, ఏ. రంగశ్రీలతో కలిసి టీటీడీ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సుచిత్ర ఎల్లా మాట్లాడుతూ.... అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించమని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి కృప అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. నన్నపనేని సదాశివరావు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. హైటెక్ సిటీ తరహాలో క్వాంటం వ్యాలీ అభివృద్ధి చెందాలని, ముఖ్యమంత్రికి శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఘనంగా దసరా వేడుకలు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సంస్కృతి సంప్రదాయ వేడుకలకు గాంధీ క్షేత్రం వేదికగా నిలుస్తోందని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు మహిళలకు నియోజకవర్గ స్థాయి వంటల పోటీలు నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మి, కుమార్తె శీలం కృష్ణప్రభ ప్రారంభించారు. మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ పోటీల్లో మహిళలు పాల్గొని తీపి వంటకాలు, మధుర పాయసాలు, ఘాటు హాటు వంటకాలు, పసందైన గారెలు, బూరెలు, తెలుగింటి రుచుల ప్రాముఖ్యత తెలియచేసే వంటలు, బలవర్ధక ఆహారాలు, నవరాత్రుల ప్రత్యేక వంటకాలు, వినూత్న రుచులతో విభిన్న వంటకాలు చేసి ఎమ్మెల్యే సతీమణి మండలి విజయలక్ష్మి చేతులమీదుగా నగదు బహుమతులు అందుకున్నారు. మొదటి బహుమతి రూ.7,500లు అవనిగడ్డ మల్లేశ్వరి, ద్వితీయ బహుమతి రూ.5వేలు ఆకుల నాగలక్ష్మి సుగుణ కుమారి, మూడవ బహుమతి రూ.2,500లు పసుపులేటి నాగలక్ష్మి అందుకున్నారు. రేపల్లె లక్ష్మీ బాలమ్మ, నంబూరి పద్మజ నగదు కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. పాల్గొన్న మహిళలు ప్రతి ఒక్కరికీ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రం ఆవరణలో బ్రతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, మహిళా నాయకులు, మహిళలు బ్రతుకమ్మకు పూజలు చేసి ఆడి పాడి సందడి చేశారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు బోలెం నాగమణి, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, పైడిపాముల కృష్ణకుమారి, పైడిపాముల స్వప్న, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, విశ్వనాధపల్లి పాప, ఏఎంసీ డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు







**అవనిగడ్డ మేజర్ న్యూస్:** అవనిగడ్డ పరిసర గ్రామాలలో దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవార్లు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దుష్టుడైన మహిషాసురిడిని అంతమొందించిన భీకర శక్తి స్వరూపిణి మహిషాసుర మర్ధిని అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుంటే.. శత్రు భయం ఉండదని భక్తుల విశ్వాసం. మహిషాసుర వర్ధిని అవతారం శక్తి, ధైర్యం, న్యాయం, ధర్మ పరిరక్షణలకు సంకేతంగా నిలుస్తుంది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పదవ రోజు శివాలయంలోని రాజరాజేశ్వరి అమ్మవారు లంకమ్మ అమ్మవారు కంచి కామాక్షి అమ్మవారు మండల పరిధిలోని పులిగడ్డ, వేకనూరు, మోదుమూడి తో పాటు పలు ఆలయాలలో అమ్మవార్లను మహిషాసురమర్దిని అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనమిస్తున్నారు.

దుష్టుడైన మహిషాసరుడిని అంతమొందించిన భీకర శక్తి స్వరూపిణి మహిషాసుర మర్థని. ఎనిమిది భుజములు.. అష్ట ఆయుధాలు... సింహవాహినిగా.. రౌద్ర రూపంలో వున్న అమ్మవారిని దర్శించుకుంటే.. శత్రు భయం వుండదని భక్తుల విశ్వాసం. మహిషుడిని అంతం చేయడం ద్వారా లోకాలను అమ్మవారు కాపాడినట్లే... భక్తుల మనస్సులోని సకల దుర్గుణాలను అమ్మవారు హరించి వేస్తుందని అమ్మవారి విశిష్టతను పురాణాలు చెబుతున్నాయి. అజ్ఞానంమీద విజ్ఞానం, బాధల మీద విజయం పొందే తత్వమే ఈ అమ్మరూపం. ముదురు నీలం రంగు వస్త్రాలు ధరించి అమ్మ మహిషాసుర మర్దనిగా మనకు దర్శనమిస్తుంది. ఈ సందర్భంగా నోరుమూడి అమ్మవారి విగ్రహం వద్ద ఉన్న సంతర్పణ చేయగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ కార్యాలయంలో ఆయుధాలకు పూజ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సాంప్రదాయ పద్ధతులను పురస్కరించు కుని ఆనవాయితీ ప్రకారం దసరా శరన్నవరాత్రులలో మహర్నవమి రోజున నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, అన్ని విభాగాలలో ఆయుధాలకు పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహర్నవమి సందర్భంగా బుధవారం విజయవాడ సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ కార్యాలయంలో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషన్ ఎస్.వి.రాజ శేఖర బాబు దంపతుల ఆధ్వర్యంలో ఆయుధా లకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీకి వినతి పత్రం అందజేసిన కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరికి,దకృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ గతంలో తిరుపతికి మచిలీపట్నం నుంచి రైలు సర్వీసు ఉండగా దాన్ని నిలిపివేయడం జరిగిందన్నారు.దీనివల్ల ప్రయాణికులు గుడివాడ నుంచి తిరుపతికి వెళ్లవలసి వస్తుందని,ఇది ఇబ్బందికరంగా ఉందని కాబట్టి సంబంధిత సర్వీస్ ని మచిలీపట్నం నుంచి పునరుద్ధరించాలని కోరామన్నారు. అలాగే యశ్వంతపూర్ సర్వీస్ మచిలీపట్నం నుంచి వారంలో మూడు రోజులు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రతిరోజు సంబంధిత సర్వీస్ అందుబాటులో ఉండాలని ఎం.పీ ని కోరడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రయాణికులు ప్లాట్ ఫారం లు మారడానికి ముఖ్యంగా వృద్ధులు,పిల్లల, దివ్యాంగుల సౌకర్యార్థం లిఫ్ట్,ఎస్కలేటర్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రయాణికులు రోగాల బారిన పడకుండా ఉండడం కోసం రైల్వే స్టేషన్లో పేమెంట్ వాటర్, ఫలహారశాలను అందుబాటులోకి తేవాలన్నారు.

గతంలో రైతు బజార్ వద్ద ఉన్న రైల్వే బుకింగ్ కౌంటర్‌ను పునరుద్ధరించి సేవలను మరల కొనసాగించాలని, పైన పేర్కొన్న సమస్యలనింటిని తక్షణమే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ బి.సి సంక్షేమ సంఘం తరఫున ఎం.పీ బాలసౌరికి వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.ఆర్.రాజు, జన్ను గోవిందు, నిక్కు రాధాకృష్ణ, జోగి శివ, చింతపట్ల నాని, అన్సారి, ఎం.రామరాజు, భోగిరెడ్డి సుభాని, పెద్దిబోయిన సాంబయ్య, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ వారి నిబంధనలు అతిక్రమిస్తే చెట్టుపర్యమైన చర్యలు తప్పవన్నారు కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం. ఇకమీద రోడ్డుపైన వ్యర్థాలు వేసిన, పశువులను రోడ్ల పైన వదిలేసిన, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించిన, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన కోర్టులో హాజరు కావాల్సిందే అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరయమైన చర్యలు తీసుకునుటకు ప్రతి శుక్రవారం మొబైల్ కోట్ను ఏర్పాటు చేస్తున్నారని, ఈ శుక్రవారం సర్కిల్ 1 కార్యాలయంతో మొదలుకొని ప్రతి శుక్రవారం ఒక్కో సర్కిల్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని కోర్టులో హాజరు పరిచి తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## చీమలపాడు గ్రామంలో పెన్షన్లు పంపిణీ

**ఎ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు అందించడంపై వృద్ధులు, వికలాంగులు, వితంతువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 4000 రూపాయల పెన్షన్ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు భరోతు పీక్ల నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి ఈ జి రాంప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు బెజవాడ శంకర్, టీడీపీ గ్రామ పార్టీ సెక్రెటరీ జంగా స్టాలిన్, తిరువూరు ఏఎంసి డైరెక్టర్ షేక్ కరిముల్లా, షేక్ ఆదాం షరీఫ్, వివో ఏ మరీదు కుమారి పలువురు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి తన్నీరు రామాంజనేయులు, దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు గంగరాజు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్న ప్రసాద స్వీకరణకు పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న దుర్గా దేవి విగ్రహం, అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని, వేలాది గా హాజరైన భక్తులు తరలివచ్చి మీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని కమిటీ సభ్యులు తెలిపారు. గత 14 సంవత్సరాలుగా దసరా సందర్భంగా దుర్గాదేవి విగ్రహం ఏర్పాటు చేసి దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నమని కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం విగ్రహ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నామని కమీటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మైలవరంలో ఘనంగా బాలయోగి జయంతి వేడుకలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి తెలుగుదేశం పార్టీ నేత, పార్లమెంట్ సభ్యుడిగా, తొలి దళిత లోక్సభ స్పీకర్ గా ఆదర్శవంతమైన సేవలు అందించిన జిఎంసి బాలయోగి జయంతి సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు యువత పాల్గొని బాలయోగి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

## ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు శివారు శ్యామలాపురంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సలగాల ప్రసాద్ మరణించగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన గృహమునకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చి, ఆర్థిక సహాయం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వింజరంపాడు లో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వింజరంపాడు గ్రామంలో నూతనంగా 31 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు తమ కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. గ్రామంలో మిగిలిన రోడ్లను కూడా సిసి రోడ్లుగా అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, మసిముక్కు రాంబాబు, కూచిపూడి వెంకట సుబ్బారావు, చిలక ఆంజనేయులు తదితరులతో పాటు పంచాయతీరాజ్ ఏఈ రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్దినీదేవి అలంకారంతో దర్శనమిచ్చిన అమ్మవార్లు






**పామర్రు మేజర్ న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా 10 వ రోజు అయిన బుధవారం మండలంలోని పలు గ్రామాలలోని దేవాలయా లు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా దేవాలయాలలో అమ్మవార్లకు శ్రీ మహిషాసుర మర్దినిదేవి అలంకారం చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆల యాలకు విచ్చేసి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేం ద్రమైన పామర్రులోని శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని శ్రీ మహి షాసుర మర్దిని దేవిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అ మ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. స్థానిక బుచ్చమ్మ ఆశ్రమంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవార్లను శ్రీ మహిషాసుర మర్ధినిదేవి గా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముక్తేవి గౌతమ్ మాధవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఆయా దేవాలయా లలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో..

# భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ




**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, వర్ల కుమార్ రాజా, ఎస్పీ జక్కా కిషోర్ బాబు**

**జై భీమ్ నినాదాలతో మారుమ్రోగిన నెహ్రూ చౌక్ పరిసరాలు**

**పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, అంబేద్కర్ అభిమానులు**

**గుడివాడ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ అభిమానుల దశాబ్దాల కళ నెరవేర్చిన... గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు రుణపడి ఉంటామని టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు. గుడివాడ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం టీడీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ వేడుకలను విజయవంతం చేసిన సకల జనులకు ధన్యవాదాలు తెలిపారు. శవ రాజకీయాలకు పెట్టింది పేరైన కొడాలి నాని 20 ఏళ్లుగా దళిత వర్గాలను మోసం చేస్తూనే ఉన్నాడని విమర్శించారు. కుటిల రాజకీయాలు తెలియని ఎమ్మెల్యే రాము ఏడాదిన్నర వ్యవధిలోనే గుడివాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. భారతరత్న అంబేద్కర్ విగ్రహా ఏర్పాటును గుడివాడ ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుడివాడలో నడియాడిన రోజునే ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. కుల,మత, వర్గాల కతీతంగా ఆవిష్కరణ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాలుగా ఎస్సీ ఓట్లతో గద్దెనెక్కుతూ వచ్చిన వ్యక్తులు అంబేద్కర్ అభిమానులను మోసం చేస్తూనే ఉన్నారన్నారు. విగ్రహం కోసం ఎన్నో పోరాటాలు చేసిన తమలాంటి వారిపై కేసులు పెట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రతిసారి విగ్రహం ఏర్పాటు చేస్తానని కొడాలి నాని అనేక సందర్భాల్లో హామీ ఇచ్చారని, గెలిచిన తర్వాత విగ్రహం ఏర్పాటు చేసే ఊసే ఎత్తిన పాపాన పోలేదన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, శవ రాజకీయాలకు పెట్టింది పేరైన కొడాలి నాని ఎన్నికల ముందు విగ్రహ రాజకీయాలు చేశాడని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వస్తుందనగా విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తూ డ్రామాలు ఆడాడని విమర్శించారు. రాజకీయ కుట్రలు తెలియని ఎమ్మెల్యే రాము ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఏడాదిన్నర వ్యవధిలో గుడివాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. గుడివాడలో దళిత వర్గాల ఓట్లు అడిగే హక్కు కొడాలి నానికి లేదని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. అంబేద్కర్ భావజాలం కలిగిన వ్యక్తిగా రాము చేతుల మీదుగా విగ్రహం ఆవిష్కరణ కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. దళిత వర్గాలు, మేధావులు, అంబేద్కర్ అభిమానులు అందరూ ఎమ్మెల్యే రాముకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ మీడియా సమావేశంలో గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు కంచర్ల సుధాకర్, అందుగుల యేసుపాదం, కర్రే గిరి, సాల్మన్, మెరుగు మోజెస్, గడ్డం ప్రకాష్ దాస్, శ్రీకాంత్, ప్రదీప్, కటికల కళ్యాణ్, రునజాల జోజి, వర్రే నాగరాజు, గూడపాటి రాజు, కోసూరి రాజు, కూసూరి తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.80 లక్షల వ్యయంతో బోర్ పంపుల ఏర్పాటు పనులు ప్రారంభం



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మేడూరు శివారు ముదిరాజుపాలెం గ్రామంలో జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ వెంకటరమణ కుమారి కృషితో మంజూరైన నిధులతో రెండు డబ్బా పంపులను ఏర్పాటు చేసేందుకు బుధవారం శ్రీకారం చుట్టారు. సుమారు 2.80 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఈ పనులను మండలంలోని వైసీపీ నాయకులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గౌరికిపూడి బుజ్జి, వాలంటరీ విభాగం జిల్లా అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాతూరి చంద్రపాల్, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మర్రి బాబురావు, ముస్లిం మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పమిడిముక్కల ఎంపిటిసి సభ్యులు గుర్విందపల్లి వంశీ, సీనియర్ నాయకులు కొణతం శివరామకృష్ణ, మినుకూరి శ్రీనివాసరావు, అరిగే చంద్రశేఖర్, సోషల్ మీడియా కో కన్వీనర్ మట్టా మహేష్, జుజ్జువరపు సురేష్, జిజ్జువరపు సామ్యేలు తదితరులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.



## పామర్రులో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవములు సందర్భంగా పామర్రు టౌన్ శివాలయంలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్‌తో కలిసి ఆయన అమ్మవారికి నూతన వస్త్రా లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుమార్ రాజాకు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానములో నిర్వహిస్తున్న శరన్న వరాత్రి మహోత్సవాల్లో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని ప్రత్యేక పూ జలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలుకగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీవిరమణ చేసిన వీఆర్వో సేవలు అభినందనీయం



**గుడ్లవల్లేరు అక్టోబరు 1 మేజర్ న్యూస్:** పదవీ విరమణ చేసిన చినగొన్నూరు, పురిటిపాడు గ్రామాల రెవెన్యూ అధికారి శలంకాయల వసుంధరకు రెవిన్యూ అధికారులు, సిబ్బంది ఘన సన్మానం నిర్వహించారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన పదవీ విరమణ సభలో ముఖ్య అతిథులుగా తహశీల్దార్ బి.లోకరాజు, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ పాల్గొని గ్రామ రెవెన్యూ అధికారిగా ఎస్ వసుంధర 28 సంవత్సరాల సర్వీసులో ఉన్నతాధికారులు, మండల అధికారులు, తోటి విఆర్వోలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలతో మమేకమై అందించిన ఉన్నత సేవలను అభినందించారు. అనంతరం గుడ్లవల్లేరు మండల విఆర్వోల సంఘ అధ్యక్షులు శాయన ప్రకాష్, ఆమెతో కలసి పని చేసిన అప్పటి విఆర్ఏ శ్రీలక్ష్మిలు, వసుంధర కుటుంబ సభ్యులు, రక్త సంబంధులు ఆమె చొరవ, పనిచేసే మనస్తత్వాల నుండి అనేక విషయాలు నేర్చుకున్నామన్నారు. కార్యక్రమంలో డిటిలు రత్నకుమారి, పిడిఎస్ డిటి కట్టా శివ, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఎస్ఏ శివకుమార్, జెఏ చిరంజీవి, విఆర్వోలు వెంకన్న, మల్లికార్జున్, భాస్కర్, రవిశరత్, భలే నాగరాజు, నరసింహారావు, వేణుగోపాల్, సూర్యనారాయణ, అంజనా, శివపార్వతి, ప్రసాద్, యువరాజ్, జయసూర్య, వంశీ, గ్రామ సర్వేయర్లు, విఆర్ఏలు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999